జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 29 | మార్చి | 2025 ◆ పేజీలు : 8

# రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

- ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే



**గోదావరిఖని , మార్చి 28 (ప్రజా జ్యోతి):** రామగుండంలో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగ్ విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం ఆయన హైదరాబాదులో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అంద జేశారు. రామగుండం ప్రజల చిరకాల కోరిక పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని,తద్వారా ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.గతంలో ప్రకటించిన మాదిరిగా రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా జన్ కో,ట్రాన్స్ కో లో

మిగతా 2 లో...




# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి...

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- లా ఎన్ ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి

మిగతా 2 లో...



# అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
- అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**జగిత్యాల,మార్చి 28,(ప్రజాజ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిన్న రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్ధవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు

మిగతా 2 లో...

# ముప్పిరితోటలో... పరువు హత్య



**సుల్తానాబాద్ మార్చి 28 (ప్రజాజ్యోతి):** ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామానికి చెందిన ఓ యువతిని సాయికుమార్, అనే యువకుడు ప్రేమిం చాడు. వారి సామాజిక వర్గాలు వేరు కావడంతో యువతి తండ్రి సాయి కుమార్‌ను పలు మార్లు హెచ్చరించాడు. కాగా గురువారం సాయికుమార్, బర్త్ డే కావడంతో సాయి కుమార్ రాత్రి స్నేహితులతో వేడుకలకు సిద్ధమైన సమయంలో మాటు వేసిన అమ్మాయి తండ్రి గొడ్డలితో దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలైన సాయికుమార్‌ను స్నేహితులు, బంధువులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున యువ కుడు మృతి చెందాడు. ప్రేమించిన పాపానికి పరువు హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆ ందోళ న కు దిగారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ సీఐ సుబ్బారెడ్డి విచారణ చేపట్టారు. గ్రామంలో ఘర్షణ తలెత్తకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. యువతి తండ్రి చేతిలో హత్యకు గురికావడంతో కుటుంబ సభ్యులు స్నేహితులు జీర్ణించుకోలేక పోతున్నారు. నిందితుడు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత ఆర్మీ రిక్రూట్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 2 నెలలపాటు అభ్యర్థులకు వసతితో పాటు ఉచిత శిక్షణ
- ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్ట్ ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేందుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల

మిగతా 2 లో...

## రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి... )

పనిచేస్తున్న ఆర్టిజెన్సును గుర్తించాలని, ఆర్టిజెన్సును రెగ్యులరైజ్ చేయాలని, గోదావరిఖని శివారు గోదావరి నది పక్కనే జనగామ గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయాలని, సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ మారుపేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో వారు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వీరికి సంస్థలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత ఆర్మీ రిక్రూట్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి... )

ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అగ్ని వీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ లోకి రిక్రూట్మెంట్ కొరకై 2025– 26 సంవత్సరముకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,శరీర దారుఢ్యం కు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల 359 అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామని , నేడు 240 మంది అభ్యర్థులు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియం నకు చేరుకున్నారని, వీరికి రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్ ఇతర ఫిజికల్ , మెడికల్ టెస్ట్ లు నిర్వహించామని అన్నారు. టెస్ట్ లలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష, శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతి తో కూడా కలిపి ఎన్.టి.పి.సి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన& క్రీడా అధికారి సురేష్,రామగుండం ఏసిపి రమేష్, మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి




(మొదటి పేజీ తరువాయి... )

సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణశ్రీలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్నివర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఉన్న క్రైస్తవులను రెచ్చగొట్టొద్దు





- ప్రవీణ్ ది ముమ్మాటికీ హత్యే
- ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటు
- శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తుల ప్రదర్శన

**కొడిమ్యాల,మార్చి 28,(ప్రజాజ్యోతి ):** క్రైస్తవ సువార్తికుడు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో శుక్రవారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగి మూడు రోజులవుతున్న ఇప్పటికి ఎటువంటి ఆధారాలు సేకరించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు.పక్కాగా హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని,ఒక పూజరిని చెంప దెబ్బ కొడితేనే రాజకీయ నాయకులు మానవ హక్కుల సంఘాలు గోలచేస్తే,ఒక క్రైస్తవున్ని అతి దారుణంగా హత్య చేస్తే ఏ ఒక్క నాయకుడు స్పందించలేదని మండిపడ్డారు.శాంతియుతంగా ఉన్న క్రైస్తవులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఒకేసారి క్రైస్తవులందరు రోడ్డుపైకి వస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. క్రైస్తవులు నిద్రపోతున్న సింహాలని వారి జోలికి రావద్దన్నారు.ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటని అన్నారు.ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి,అనాధ పిల్లలను చేరదీసి విద్యానందిస్తున్న ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపాలని,ఏపీ పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తున్నారని ప్రవీణ్ పగడాలది ముమ్మాటికీ హత్యే అని,ఇప్పటికైనా ప్రవీన్ పగడాల ను హత్య చేసిన దోషులును పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ ఇండియా,క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలీషా, క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిమోతి జయరాజు,క్రీస్తు సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు చిర్ర డేవిడ్ రాజ్,ప్రధాన కార్యదర్శి బల్ల అబ్రాహం,స్త్రీల నాయకురాలు విజయ జీవ న్, శ్యామ్, ఎ లిశా, రెవ రెండ్ ప్రశాంత్,యువకులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం.. నగలు, నగదు చోరీ



**కొడిమ్యా, మార్చి 28 , ( ప్రజాజ్యోతి ) :** మండలంలోని నమిలికొండ గ్రామంలో శుక్రవారం తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం జరిగింది.గ్రామానికి చెందిన బల్లాడి లక్ష్మి హనుమంత్ రెడ్డి పని నిమిత్తం రెండు రోజుల క్రితం కరీంనగర్ కు వెళ్లగా, ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంట్లో ఉన్న బంగారు,వెండి ఆభరణాలతో పాటు 80వేల నగదును దొంగిలించారు.రెండు రోజుల తర్వాత ఇంటికి వచ్చి తాళం పగులగొట్టి ఉండడం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై బాధితురాలు బల్లాడి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి.

- కోరుట్ల జమే మస్జీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మసీఉద్దీన్ డిమాండ్



**కోరుట్ల మార్చి 28 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుట్ల జమే మస్జీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మసీఉద్దీన్ డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు. అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ,హస్సన్,జాకీ, షబ్బీర్, బషీర్,అసద్, షోయబ్, ఫజల్, సద్దిక్, సజ్జద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం



(మొదటి పేజీ తరువాయి... )

తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

## కార్లను ఢీకొట్టిన: లారీ డ్రైవర్ కు గాయాలు



**కొడిమ్యాల, మార్చి 28 , ( ప్రజాజ్యోతి ) :** మండలం పూడూర్ గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం గ్రామంలోని జాతీయ హైవేపై డ్రైవర్ ఆవుల సంపత్ వ్యానును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి రెండు కార్లను, ఒక లారీని బలంగా ఢీకొనడం వల్ల డ్రైవర్ కు గాయాలు కాగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# పోరాటాల ద్వారానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పెంచుకుందాం

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఆడెపు శంకర్, రాష్ట్ర నాయకులుగా గూడూరు వైకుంఠంలు


ఆడేపు శంకర్ రాష్ట్ర కోశాధికారి


గూడూరి వైకుంఠం రాష్ట్ర నాయకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 28:** భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఆడెపు శంకర్ రాష్ట్ర నాయకులుగా గూడూరు కుంఠంలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమని ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలుపుతూ కార్మిక పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు .తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (దేశ వ్యాప్తంగా సుమారు 25 కోట్ల మంది భవనిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది కార్డు హోల్డర్స్ ఉన్నారు. వీరి ద్వారా ప్రభుత్వాలకి కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డుల్లో నిధులు జమైన తిరిగి కార్మిక వర్గం కోసం ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనాయి అని అన్నారు. నిత్యం ప్రభుత్వాలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పండే వరకు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని రాజకీయ నాయకులు ఆచరణలో కష్టపడే భవన నిర్మాణాల కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ బోర్డులో నిజమైన కార్మిక సంఘాలకే ప్రాతినిధ్యం లేకపోవడం బోర్డు వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలైతున్నవి అరవొకరంగా ఉన్న అవి కూడా కార్మిక వర్గానికి అందించడంలో లేబర్ అధికారుల లక్ష్యం నిండుగా ఉన్నదన్నారు. కార్డ్ పొందే విధంగా విధానంలో, సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విషయంలో సరళమైన పద్ధతుల్లో ఆన్లైన్ విధానాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ ఫైల్స్(క్లెయిమ్స్) అన్నిటిని వెంటనే క్లియర్ చేసి డబ్బులు వర్కర్లకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అందమైన భవనాలు నిర్మిస్తున్న భవనిర్మాణ కార్మికుల బతుకులు లో చీకటి నిండిందన్నారు . పూటకి 47 రూపాయలు కూడా ఖర్చు చేయని ప్రజలు దేశంలో 100 కోట్లు ఉంటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందినట్టుగా అని ప్రశ్నించారు. ఆదోని, అంబానీలు గంటకి కోట్లు సంపాదిస్తున్న వాళ్ళ ఆస్తి రోజురోజుకీ కోట్లాదిగా పెరుగుతున్నవైనం ఒకవైపు మరోవైపు పేదలు కార్మికుల బతుకులు రోజురోజుకు క్షీణిస్తున్న పట్టించుకోని పాలకవర్గం మరోవైపు ఉందన్నారు. బీజేపీ నా కాంగ్రెస్ అయినా బిఆర్ఐసేన పెట్టుబడుదారుల ధనవంతుల కోసం పనిచేసే పాలకవర్గ పార్టీలకు నీతిని అర్థం చేసుకొని కార్మిక వర్గం సమరశీలంగా తమ హక్కుల కోసం చట్టాలు అమలు కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి ప్రభుత్వం 2022 కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను ఇతర పథకాలకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం కోసం కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చకుండా పెట్టుబడిదారుల, ధనికుల ప్రయోజనాలే ప్రధానంగా ఉందన్నారు. భవననిర్మాణ కార్మికులు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాల పెంపు కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర సన్నాహక సమావేశం



**చొప్పదండి, మార్చి 28 ( ప్రజా జ్యోతి ):** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి





**సుల్తానాబాద్ మార్చి 28 (ప్రజా జ్యోతి) :** సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవా రం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు.హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 41 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, పడాల శ్రీరాములు పోటీపడగా మేకల తిరుపతి రెడ్డి 31 ఓట్లతో అధ్యక్షుడు గా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బోయిని భూమ య్య, ఉపాధ్యక్షులుగా అవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, లైబ్రరీ కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజ నేయులు, ఆలూరి శ్రీనివాస రావు, ఆకారపు సర్వోత్తమ్ రెడ్డి, టీకే సత్యనారా యణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, ఆరేల్లి రాము, వంగల యుగేందర్ రెడ్డి, రుద్రారపు నరసయ్య, దొడ్డిపల్లి సూర్య నారాయణ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు.

# చొప్పదండి సింగిల్ విండో 74వ వార్షిక సర్వసభ్య సమావేశం



**చొప్పదండి, మార్చి 28(ప్రజా జ్యోతి ):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి 74వ వార్షిక సర్వ సభ్య సమావేశం శుక్రవారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. పర్సన్ ఇంచార్జ లక్ష్మణాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2023–24 సంవత్సరం వార్షిక నివేదికలను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి చదివి సభ్యులకు వినిపించగా వారు ఆమోదించారు.ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ లక్ష్మణాచారి మాట్లాడుతూ చొప్పదండి సంఘం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మంచి పేరు సంపాదించుకుందని దీనికి అభివృద్ధికి విశేషకృషి చేసిన గత పాలకవర్గాలకు, అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. 2023–24 సంవత్సరానికి గాను రైతులకు వారి వాటాధనం పై 10 శాతము డివిడెండు శుక్రవారం రైతుల ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఒక నెల జీతం బోనస్ గా ఇవ్వడానికి చర్చించి ఆమోదించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనారెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, కోస్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, సొసైటీ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), మార్చి – 28:** జిల్లాలో నేడు జరిగిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ



**చొప్పదండి, మార్చి 28 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికా రులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ సపాయి జీతాలు

- వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కు వినతిపత్రం.



**సుల్తానాబాద్, మార్చ్ 28(ప్రజా జ్యోతి):** గత ఐదు నెలలుగా సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామ ప ంచాయ తీల లో పనిచేసే సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేసే సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సఫాయి కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ఆవునూరి సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆషాడం ముఖేష్, జిల్లా నాయకులు ఏ దులశంకర్ క్యాదాషి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన సమతా సైనిక దళ్ నాయకులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,( ప్రజా జ్యోతి ), మార్చి 28:** గోదావరిఖని ప్రశాంత్ నగర్ కు చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు రాణవెన శంకర్ తండ్రి కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం నిర్వహించిన వారి దశదినకర్మలకు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై మృతుడు గట్టయ్య చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు రాపెల్లి కుమార్, కుమ్మరి యువరాజ్, ముడిమడుగుల సురేష్, గూడూరు లవన్ కుమార్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు మధ్యలో గుంత



**చొప్పదండి, మార్చి 28 ( ప్రజాజ్యోతి ):** చొప్పదండి మున్సిపాలిటీ 13వ వార్డులో మహమ్మద్ రఫీ (బ్యాండ్), శ్రీగాద గట్టయ్య ఇంటి దగ్గర పెద్దగుంత ఏర్పడి ప్రమాదంగా మారింది. సీసీ రోడ్డు మధ్యలో ఉన్న ఆ గుంత లో నామమాత్రంగా మట్టితో నింపారు. రాత్రి ప్రయాణించే వాహనదారులకు మూల మలుపు దగ్గర ఉన్న గుంత కనబడకుండా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తో గుంత దగ్గరకు వచ్చేవరకు వాహనదారులు గమనించలేక పోతున్నారు. ఒక్కసారిగా ఆ గుంతలో పడే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రానున్న కాలంలో ఇలాంటి సమస్య మళ్లీ ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు జిట్ట కుమార్ విజ్ఞప్తి చేశారు.

## అగ్నిపథ్ ఆర్మీ కి ఎంపికైన యువకులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్ మార్చి 28 (ప్రజా జ్యోతి ):** గత డిసెంబరు నెలలో హైదరాబాద్ లో జరిగిన అగ్నిపథ్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో సుల్తానాబాద్ గట్టేపల్లి గ్రామాలకు చెందిన ఎలవేని గణేష్, కౌడగని రాజేశ్, శీలం అభినయ్ వర్మ, లు విశేష ప్రతిభ కనబర్చి అగ్నిపథ్ ఆర్మీ కి ఎంపికైనందులకు శుక్రవారం సాయంత్రం సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం చేశారు వీరి ఎంపిక పట్ల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందినవారు దేశా సైనిక రక్షణ ఉద్యోగనికి ఎంపికైన అవడంపట్ల వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి ఆమిరిశెట్టి తిరుపతి వ్యాయామ ఉపాధ్యాయులు కల్వల వెంకటేష్ ఆర్ రాకేష్ సీనియర్ క్రీడాకారులు గెల్లు మధుకర్ ఆమిరిశెట్టి రాకేష్ ఆకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణకుంట శిఖం భూమి కబ్జాపై ప్రజాభవన్ లో ఫిర్యాదు



**చొప్పదండి ,మార్చి 28 (ప్రజా జ్యోతి ):** చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ తప్పుడు హద్దులు పెట్టారని జిల్లా ఎఐఎఫ్ బి ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో ఇచ్చిన ఫిర్యాదులో ఇరిగేషన్ అధికారులు తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి ఎన్వోసీలు అందజేస్తున్నారని ఆరోపించారు. నీటి పారుదల శాఖ అధికారులను సస్పెండ్ చేయాలనీ, బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి ఎన్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందనీ అనేకసార్లు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన పట్టించుకోవడం లేదనీ అన్నారు. పైగా భూ కబ్జాదారులకు అన్ని రకాలుగా రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. బ్రాహ్మణకుంట చెరువులోనే ఎన్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించటం దుర్మార్గమని అన్నారు. రాష్టంలో ఎక్కడ కూడా చెరువులోనే ఎన్టీఎల్, బఫర్ జోన్ హద్దులు పెట్టడం లేదని ,చొప్పదండి లోని బ్రహ్మణికుంట కు మాత్రం చెరువులో పెట్టడం సిగ్గు చెటని విమర్శించారు. నీటి పారుదల ,రెవిన్యూ అధికారులు డబ్బులకు అమ్ముడు పోయారని విమర్శించారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కె ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీన్నిబట్టి చూస్తే చెరువు శిఖం కబ్జా చేసిన కబ్జాదారులతో కుమ్మక్కయ్యారని తెలుస్తున్న దన్నారు. గత నాలుగు, ఐదు సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేస్తూ అడ్డగోలుగా ఆదాయానికి మించి అధికారులు డబ్బులు సంపాదించినట్లుగా ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ అధికారులు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించలేదని స్పష్టంగా కనబడుతుందన్నారు. కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇచ్చారని అన్నారు. నీటి పారుదల శాఖ ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జాదారులు చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ చేస్తున్నారని తెలిపారు. చెరువు శిఖం భూములను కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కై కబ్జాలకు సహకరిస్తూ రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాల సహకారాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. వీరి పైన విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమి 3 ఎకరాలు కబ్జాకు గురయిందని, దీని వెనక దాదాపు 11 కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా తెలుస్తున్నదన్నారు. అధికారులపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో కోరారు. కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్, బఫర్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూమిలో ఎవరైనా నిర్మాణాలు చేస్తే నిర్మాణాలను కూల్చి వేయాలని అన్నారు.చెరువు కబ్జాదారుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- వారందరికీ బ్యాంక్ ద్వారా జీతాలు ఇవ్వాలి.
- రిక్షా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
- ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ , ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు మద్దెల దినేష్ లు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), మార్చి 28:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్న రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారందరికీ ఏజెన్సీ ద్వారా కాకుండా బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని కోరుతూ నగర పాలక సంస్థ ఇంచార్జీ కమీషనర్ కు ఏఐటియుసి నగర సమితి పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తో కలిసి మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న రిక్షా కార్మికులను చెత్త కార్మికులుగా పిలవడం బాధాకరమని వారిని చులకనగా చూడటం సరైంది కాదని, వారికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రిక్షా కార్మికులు బ్రతుకు తెరువు కోసం, కుటుంబ పోషణ కోసం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా వివిధ డివిజన్ లలో ఉన్న గృహాలకు వెళ్లి చెత్త ను సేకరిస్తూ నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారని అటువంటి వారికి చాలిచాలని జీతాలు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిక్షా కార్మికులను శ్రమ దోపిడి కి గురి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా కార్పొరేషన్ యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత తో పాటు డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వారికి పని ముట్లు ఉచితంగా ఇవ్వాలని, రైన్ కోట్లు, చెప్పులు, బెల్లం అందజేయాలనీ, అదే విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని, వారికి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తదితర సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిక్షా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ బిల్లు పట్ల నిరసన



**చొప్పదండి ,మార్చి 28 ( ప్రజాజ్యోతి ):** చొప్పదండి పట్టణంలోని అక్సా మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులు వక్ఫ్ బోర్డు బిల్లు పట్ల తమ నిరసన వ్యక్తం చేశారు. జుమ్మా నమాజ్ తర్వాత ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనల మేరకు వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ కు వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. తాము అమెండ్మెంట్ బిల్లును తిరస్కరిస్తున్నామని, ఈ మేరకు శాంతియుతంగా నిరసన తెలియజేశామని పేర్కొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం

- రీజనల్ మేనేజర్ కరణ్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి ), మార్చి 28:** తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కస్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి యువతే దేశానికి విలువైన సంపద...

- రక్తదానం మహోన్నత కార్యం..అన్ని దానాల్లో కేల్లా గొప్పదానం రక్తదానం
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్ బ్యూరో, మార్చి 28, (ప్రజాజ్యోతి):** యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితవును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ,ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## ప్రతీ మహిళ స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం

- ఆర్ఎస్కే ఆపన్నహస్తంతో మహిళా ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశ
- రెండవ రోజు ఉచిత కుట్టు శిక్షణ పరీక్ష



**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** ప్రతీ మహిళ స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమని రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శుక్రవారం, ఆర్.ఎస్.కే ఆపన్నహస్తం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రేండ్ల శారద కుమారస్వామి దంపతులు తమ స్వంత ఖర్చుతో నిర్వహిస్తు.., మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందించేందుకు న్యాక్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఆర్.ఎస్.కే ఆపన్నహస్తం ద్వారా ఇప్పటివరకు మొత్తం 300 మంది మహిళలకు శిక్షణ అందించగా, గురువారం, శుక్రవారం రోజుల్లో రెండవ బ్యాచ్‌లో 30 మంది మహిళలు పరీక్ష రాశారు. పరీక్ష విజయవంతంగా పూర్తి కాగ, అర్హత పొందినవారికి సర్టిఫికెట్లు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్జీవన్ లో స్ట్రక్చర్ సమావేశం

- యాజమాన్యం దృష్టికి పలు సమస్యలు



**గోదావరిఖని , మార్చి 28 (ప్రజా జ్యోతి):** రామగుండం ఏరియా 1 జియం కార్యలయంలో సంస్థ గుర్తింపు సంఘం ప్రతినిధులు,వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ1జిఎం డి.లలిత్ కుమార్ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం అయ్యాయని, మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలపై చర్చించారు.జిడికె వన్ ఇంక్లయిన్ లో మ్యాన్ రైడింగ్ చైర్ సిస్టం సర్ఫేస్ నుండి 12 లెవెల్ వరకు ఏర్పాటు చేయాలని,ఆర్జీ వన్ లో ఉన్న అన్ని క్యాంటీన్ లలో చపాతి మెషీన్లు వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని,జిడికె ఓసిపి 5 లో బ్లాస్టింగ్ సెక్షన్ లో ఎక్స్ప్లోజివ్ ను ట్రాన్స్పోర్ట్ చేసి వ్యాన్ ను 3 ఒకటి ఏర్పాటు చేయాలని,కార్మికులను పని స్థలాల్లోకి తీసుకువెళ్లేందుకు క్యాంపర్ వెహికల్ ను ఏర్పాటు చేయాలని,ఆర్జీవన్ జీయం ఆఫీస్ పక్కన ఉన్న గ్రౌండ్లో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని,ఆర్జీ వన్ ఏరియాలో ఉన్న గనులలో బిట్ షార్పనర్ లకు డస్ట్ అలవెన్స్ చెల్లించాలని,సింగరేణి హాస్పిటల్ లో రేడియాలజిస్ట్ ను ఏర్పాటు చేసి వెంటనే ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషను వినియోగంలోకి తీసుకు రావాలని,రెండు స్విమ్మింగ్ పూల్ ల నీటికోసం మంజురైన బోర్లు వేయలని, జిడికె 11 ఇంక్లైన్ లో సపోర్ట్ మెన్ ముఖద్దం,లైన్మెన్ ముఖద్దం,టెండాల్ మొఖద్ధం పోస్టులు ఖాళీగా ఉన్నవి. వాటిని భర్తీ చేయాలని,ఏరియా వర్క్ షాప్ లో ఎలక్ట్రిషన్లు, ఫిట్టర్లను భర్తీ చేయాలని,జిడికె టూ ఇంక్లైన్ లో ఓవర్ మెన్ రూంలలో కంప్యూటర్లు,కూలర్లు పర్నిచర్ ను ఏర్పాటు చేయాలని,వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున సెక్యూరిటీ విభాగంలో అన్ని పోస్టుల వద్ద పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి,చల్లని తాగు నీటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం,రంగు శ్రీనివాస్,యస్ఓటు జిఎంగోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు డివి రావు,చంద్ర శేఖర్,రమేష్,కిరణ్ రాజ్ కుమార్,జితేందర్ సింగ్,వర ప్రసాద్,శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,హన్మంత రావు,రాజన్న,ఎఐటియుసి నాయకులు మదమ మహేష్,వెంకట రెడ్డి, మల్లిఖార్జున్,అశోక్,సిద్దమల్ల రాజు పాల్గొన్నారు.

## డ్రైనేజీతో పంట నష్టపోతున్నానని రైతు కుటుంబం ఆవేదన

- పంట పొలాల్లోకి డ్రైనేజీ ద్వారా పగిలిన సీసాలు,ప్లాస్టిక్ కవర్లు
- అధికారులు పట్టించుకోవడం లేదంటూ తల్లడిల్లుతున్న రైతులు
- వెంటనే డ్రైనేజ్ ని నిలిపివేయలని అధికారులకు వేడుకోలు

**చిగురుమామిడి మార్చి 28(ప్రజా జ్యోతి):** గ్రామంలోని మురుగునీరుతోపాటు ప్లాస్టిక్ కవర్లు,పగిలిన సీసాలు డ్రైనేజీ ద్వారా తమ పంట పొలాల్లోకి వస్తున్నాయని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన జెట్టి సమ్మయ్య సరోజన రైతు దంపతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.శుక్రవారం బాధిత రైతులు జెట్టి సమ్మయ్య సరోజనలు విలేకరులతో మాట్లాడుతూ చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 1492/1,1493,1494 సర్వే నెంబర్లలో తమకు ఒక్క ఎకరం 38గుంటల వ్యవసాయ భూమి ఉందని చెప్పారు.అట్టి వ్యవసాయ పొలంలోకి చిగురుమామిడి గ్రామానికి సంబంధించిన మురికి కలువతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి వ్యర్థాలు,మురుగునీరు,పగిలిన సీసాలు,ప్లాస్టిక్ కవర్లు,మరుగుదొడ్ల నుండి వచ్చే నీళ్లతో తమ పంట రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పగిలిన సీసాలు పంట పొలాలకు రావడంతో కూలీలు ఎవరు రావడంలేదని,పంట కోసేందుకు హార్వెస్టర్లు రావడంలేదని కన్నీరు మున్నీరుగా విలపించారు.తమకున్న కొద్దిపాటి పొలంలో పంట పండించుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని,మురికి కాల్వ ద్వారా దాదాపు 30గుంటల పొలంలో ఎలాంటి పంట పండించుకోలేక తీవ్రంగా నష్టపోతున్నానని అన్నారు.వర్షాకాలంలో డ్రైనేజీ ద్వారా వచ్చే నీటితో తమ వ్యవసాయ బావి కూలిందని, డ్రైనేజీ ద్వారా వచ్చే ప్లాస్టిక్ కవర్లను తిని దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే ఆవు మృతి వాత పడిందని రైతులు వివరించారు.అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించి డ్రైనేజ్ ద్వారా మురుగు నీరు తమ పంట పొలంలోకి రాకుండా చూడాలని వేడుకుంటున్నారు.





## షబ్-ఎ-ఖద్ర్ - జాగ్ నే కి రాత్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ పెట్రోలింగ్

- అర్ధరాత్రి మంచిర్యాల పట్టణంలో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజలతో మాట్లాడిన మంచిర్యాల డీసీపీ





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), మార్చి 28:** షబ్–ఎ–ఖద్ర – జాగ్ నే కి రాత్ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మంచిర్యాల జోన్ డీసీపీ ఏ. భాస్కర్ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంచిర్యాల పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి ముస్లిం సోదరులతో మాట్లాడి ప్రశాంత మైన వాతావరణం లో పండగలను కలిసి జరుపుకోవాలని, ఒకరిని మరొకరు గౌరవించి, మత సామరస్యాన్ని చాటాలని డీసీపీ సూచించారు. అనంతరం మంచిర్యాల రైల్వే స్టేషన్, పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి విధి నిర్వాహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యల తలెత్తడానికి అవకాశం ఉన్న వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదిలేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలి

- సర్వసభ్య సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి
- రైతులకు వారధిగా సహకార సంఘాలు పనితీరు
- రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి
- సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి



**చిగురుమామిడి మార్చి 28(ప్రజాజ్యోతి):** సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని,ప్రైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్,డీజిల్ అందిస్తున్నామన్నారు.రైతులకు పంట రుణాలు,విత్తనాలు, ఎరువులు,ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు.త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు.వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,అందె స్వామి,కూతురు రవీందర్ రెడ్డి, చాడ శ్రీధర్ రెడ్డి,డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ,రైతులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మతల్లి ఆలయానికి మైక్ సెట్ అందజేసిన కాంతాల రాజేందర్ రెడ్డి

- శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు



**చిగురుమామిడి మార్చి 28(ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల ప్రతిష్టించిన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయానికి అదే గ్రామానికి చెందిన కాంతాల రజిని రాజేందర్ రెడ్డి దాదాపు 25వేల రూపాయల విలువ చేసే రెండు మైక్ సెట్ లను శుక్రవారం ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు గూళ్ల బాలయ్య,సంఘం అధ్యక్షుడు గుళ్ల కనకయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి మైక్ సెట్ అందించిన కాంతాళ రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంఘం సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని,ఆలయ నిర్మాణానికి సహకరించిన అమ్మవారి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రాల శ్రీధర్ జన్మదిన వేడుకలు

- హనుమాన్ దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ),మార్చి 28:** మంచిర్యాల జిల్లాకు చెందిన అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని పోలుదాసరి వెంకటేష్,కీర్తి రాయగట్టు,మబ్బు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో 500 మందికి పైగా హనుమాన్ దీక్షమాలదారులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రాల సురేష్, హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుడు జీవన్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గుర్రాల శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## నవోదయలో స్పోర్ట్స్ డే, కల్చరల్ డే




**చొప్పదండి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సాయంత్రం స్పోర్ట్స్ డే, కల్చరల్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ సి పి ఎన్ శుభం ప్రకాష్, అతిథులుగా సి ఐ కె ప్రకాష్ గౌడ్, ఎస్సైసురేందర్ హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఏసిపి షీల్డ్ లు సర్టిఫికెట్ లు అందజేశారు. తర్వాత విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగతాయారు,వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

- శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి ), మార్చి 28 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సి హెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ - 1850, ఏ ఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ - 2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్నిసమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపర్డెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

- కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్ రూరల్,మార్చి 28,ప్రజాజ్యోతి:** మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పురుమల్ల శ్రీనివాస్ అన్నారు,రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని లైలతుల్ ఖాదర్ సందర్భంగా బొమ్మకల్ లోని ఎస్ఎస్ గార్డెన్స్ లో శుక్రవారం దావత్ - ఎ - ఇఫ్తార్ పేరుతో విందు ఏర్పాటు చేశారు. పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా లైలతుల్ ఖాదర్ ని పురస్కరించుకొని తన ఆధ్వర్యంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు,మసీద్ ఇమామ్లు,ముస్లీంలు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), మార్చ్ 28 :** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం / దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం / దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ కు 20 వేలు ఆర్థిక సహాయం



**కాల్వశ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 28 :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు బాధితున్ని మిత్ర బృందం సభ్యులు శుక్రవారం రోజున పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు ఆర్థిక సహాయంగా 20వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు అల్లంల దేవేందర్ యాదవ్ రాణవేన శ్రీనివాస్ బండారి చంద్రకళ మోసం నిర్మల కానుగంటి రాజేందర్ తంగళ్ళపల్లి ప్రవీణ్ ఎస్ రవి కత్తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ),, మార్చి 28:** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. అనంతరం సామూహిక ప్రార్ధన జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ కి దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు.ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు ఎంఏ హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్, మాజీ ఏసీబీ అభిబ్ ఖాన్, జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ ఖైర్ అధ్యక్షులు సయీద్, ఎం ఏ మొయుద్ద్, ఎంఏ ఆది, జుబర్, మసూద్ బేగ్, లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం, ఖలీల్, మతిన్, బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీ మణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు, సోదరీమణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సయ్యద్ మొబినొద్దీన్, జావిద్, ఉప్పు రాజ్ కుమార్, ఖదీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, మహ మ్మద్ రఫీయొద్దీన్ (రఫ్) , మొకీం, ఆదిల్ ఖాన్, తౌఫిక్, రిజ్వాన్, జహీర్, జుబేర్, రఫీ ఉల్లా ఖాన్, ముభాషీర్, అథిక్, మునీర్, అఫ్జల్ బాబా, మొకీం, సయ్యద్ యజాజ్, డాక్టర్ అజీజ్, ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్, సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## అక్రమార్కులపై 'గొట్టిముక్కుల' దెబ్బ

- మట్టిదందాపై విజిలెన్స్ విచారణ
- కొత్తపల్లిలో మట్టికుప్పల సీజ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), మార్చి 28:** పెద్దపల్లి జిల్లాలో అక్రమ మట్టిదాందాపై గొట్టేముక్కుల సురేష్ రెడ్డి పంజా పడ్డది. గతంలో అక్రమంగా తరలిస్తున్న సీజ్ చేసిన మట్టిని ప్రభుత్వానికి జరిమానా చెల్లించకుండా తరలిస్తున్నారని ఆధారాలతో సహా బయటపెట్టారు.ఇందులో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఒక గిర్దావర్ హస్తం ఉందని మీడియా ముందు గర్జించారు.;సురేష్ రెడ్డి చర్యతో సంభందిత అధికారుల్లో వణుకు మొదలైంది. ఆదిలోనే సమస్య ను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. విజిలెన్స్ అధికారుల బృందం శుక్రవారం కొత్తపల్లికి చేరుకొని మట్టిని సీజ్ చేయడం సంచలనంగా మారింది..గొట్టేముక్కుల చొరవ అక్రమార్కులకు శరాఘాతం కాగా, అధికారులకు తమ అధికారాలను గుర్తు చేసినట్లు అయ్యింది. అంతేకాకుండా అప్పుల్లో ఉన్నా ప్రభుత్వానికి దాదాపు రూ. 40లక్షల ఆదాయం సమకూరనుంది. సురేష్ రెడ్డి తీసుకున్న కార్యాచరణ పట్ల జిల్లాకు చెందిన మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**చొప్పదండి ,మార్చి 28 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున శుక్రవారం ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుదన్నారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ నవీన్ కుమార్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**కొడిమ్యాల,మార్చి 28,(ప్రజాజ్యోతి) :** గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పోలీసు లు అరెస్ట్ చేశారు.అతని వద్ద నుండి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై సందీప్ వివరాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామ రైల్వే గేటు వద్ద శుక్రవారం ఈదూరి అనోక్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి పట్టుకొని అతని వద్ద నుండి 150 గ్రాముల నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.బీహార్ చెందిన షరీఫ్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పంజాబ్ లో రైతులపై అణిచివేత, అక్రమకేసులపై నిరసన

- కలెక్టర్ ఆఫీసు ముందు రైతు సంఘాల ధర్నా



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 28:** సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమిటీల రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా చేసి నిరసన తెలిపి కలెక్టర్ కి మెమోరెండం ఇవ్వడం జరిగిందనీ అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో అక్రమంగా నిర్బంధించిన రైతులపై, రైతు నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కల్పించి, సమగ్ర చట్టం తీసుకురావాలని, కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రద్దయిన మూడు నల్ల చట్టాలను మరో రూపంలో కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తున్నాడని వీటిని తక్షణమే రద్దు చేయాలని దుయ్యబట్టారు, లేనిచో ఎస్కేయం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, అఖిల భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, ఎల్ భీమయ్య, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, రైతు సామస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రైతు సంఘం జిల్లా కన్వీనర్ తాండ్ర సదానందం, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరు మల్లేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీ పి ఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఏఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, మాస్ లైన్ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, టి. రాములు, బరపాటి మల్లయ్య, కె. రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి నూతన జిల్లా కమిటీ ని ఎన్నుక

- జిల్లా అధ్యక్షులుగా, ఆర్ల సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), మార్చి 28:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది .ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగర రజనీకాంత్ , సహాయ కార్యదర్శి దామెర కిరణ్ లు హాజరైనారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా నాలుగోవ మహాసభలలో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబెర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు,కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి పేద మధ్యతరగతి విద్యార్థులు వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది కావున భోజన పథకాన్ని జూనియర్ కళాశాలలో అందించాలి.తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో ఫీజుల దోపిడీ అధికంగా వసూలు చేస్తూ విద్యా వ్యాపారంగా చేస్తున్న కార్పొరేట్ కళాశాల పైన చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.పెద్దపల్లి జిల్లాలో హాస్టల్స్ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి విద్యార్థులు సౌకర్యవంతం లేని హాస్టల్ గదులలో చదువుని అభ్యసిస్తున్నారు, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించి సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది...**

ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఆర్ల సందీప్,ప్రధాన కార్యదర్శిగా జిల్లాల ప్రశాంత్,ఎంపికయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ గా ...సహాయ కార్యదర్శులు మామిడిపెల్లి అరవింద్....కమిటీ సభ్యులుగా ఆదిత్య,రాజు ,మణిరత్నం, అభిరామ్,శివ లు ఎన్నుకోవడం జరిగింది.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

- - మాజీ ఎమ్మెల్యే పుట్ట.మధుకర్



**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో బీఆర్ఎస్ నాయకుడు ఎండీ.జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులమతాలకతీతంగా తెలంగాణలో ప్రతి పండుగను అధికారికంగా నిర్వహించిన కేసీఆర్ సమగ్ర పాలన అందించారని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలకు ప్రభుత్వం మద్దతుగా నిలిచిందని, కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మారుతున్న సామాజిక పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఒక్క క్షణం ఆలోచన మారితే అనర్థాలు జరిగే పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పరిపాలన కొనసాగించాలని, రంజాన్ మాసంలో ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వ పెద్దల్లో మార్పు రావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో మత కలహాలు, హైదరాబాదులో అల్లర్లు, నక్సలిజం పెరుగుతాయని కొందరు భయపెట్టారని, కానీ కేసీఆర్ పదేళ్లపాటు స్థిరమైన పాలన అందించి అందరికీ సమగ్ర అభివృద్ధి అందించారని తెలిపారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.

## సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందు

- - పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు



**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** రామగిరి మండల కేంద్రంలోని సెంటీనరీ కాలనీ మస్జీద్ ప్రాంగణంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ముస్త్యల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్ గౌడ్ లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు హాజరై, ముస్లింలతో కలిసి ఇఫ్తార్ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ మతగురు మౌలానా అలీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సర్వ మానవాళి శాంతి, ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక దువా చేశారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో దుద్దిళ్ల శ్రీనుబాబు భక్తిపూర్వకంగా పాల్గొని, ముస్లిం సోదరులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ, "ఇలాంటి సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. మతాల మధ్య ఉన్న స్నేహబంధాన్ని, పరస్పర సహకారాన్ని పెంచేలా ఇలాంటి విందులు పనిచేస్తాయనీ, మతం, కులం, ప్రాంతం అనే భేదాలు లేకుండా మనమంతా మానవత్వం అనే ఒకే ఒక్క నీడలో జీవించాలని, ప్రేమ, సహనంతో కలిసిమెలిసి ఉండాలని" ఆకాంక్షించారు. అలాగే, "రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు, మండల కాంగ్రెస్ ఎసి సెల్ అధ్యక్షులు కండే.పోచం, మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, రామగిరి మండల ముస్లిం పెద్దలు, వివిధ మత ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# తీరనున్న రామగిరి తహసీల్దార్ కార్యాలయ తిప్పలు

- నూతన కార్యాలయా నిర్మాణానికి నేడు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన
- రూ. 65 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- నూతన కార్యాలయంతో ప్రజలకు తోలగనున్న ఇక్కట్లు





**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** రామగిరి మండల ప్రజలకు తాసిల్దార్ కార్యాలయం ఇక్కట్లు, ఇబ్బందులు తొలగిపోనున్నాయి. నూతన మండలంగా 'రామగిరి' ఏర్పాటైన నాటి నుండి, సింగరేణి సంస్థకు చెందిన బీ–టైప్ క్వార్టర్లలో తహసీల్దార్ కార్యాలయం తగిన సౌకర్యాలు లేకుండా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేసిన కృషి ఫలించి, నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికీ ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం రామగిరి మండలంలో నూతన తహసీల్దార్ కార్యా లయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయను న్నారు. ఈ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 65 లక్షల నిధులను కేటాయించింది. అంతేకాక, రామగిరి కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాల (KGBV) అప్రోచ్ రోడ్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అదనంగా రూ. 67 లక్షలు మంజూరు చేశారు.


### హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

తాజా నిర్మాణంతో తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఈ కొత్త భవనం ఎంతగానో దోహదపడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. రామ గిరి మండల ప్రజలు కుల, ఆదాయ, నివాస పత్రాలు, భూ సంబంధిత సేవలు, ఇతర పరిపాలనా పనుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి తరచుగా రావా ల్సి వస్తుంది. ప్రస్తుత భవనం చిన్నదిగా ఉండటంతో అటు కార్యాలయ ఉద్యోగులు, ఇటు ప్రజలకు అసౌక ర్యన్నీ ఎదుర్కొంటున్న ఈ నేపథ్యంలో కొత్త భవనం నిర్మాణంతో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. నూతన భవనం విస్తీర్ణం సుమారు 5,000 చదరపు అడుగుల స్థలంలో, ఆధు నిక సదుపాయాలతో కూడిన కార్యాలయ గదులు, రికార్డుల భద్రత కోసం ప్రత్యేక గదులు, ప్రజల కోసం వేచివుండే హాల్, తాగునీటి సదుపాయం, పార్కింగ్ ప్రాంతం ఉంధనున్నాయి. కొత్త భవనంతో తమ పనులు సులభతరం అవుతు ., ఇప్పటి వరకు తహసీల్దార్ కార్యాలయంలో పడ్డ ఎన్నో ఇబ్బందులు కొత్త భవనం రాకతో అవన్నీ తొలగిపోనున్నాయని స్థానిక ప్రజలు ఈ సందర్భంగా హర్షం వక్తం చేశారు.

**పి. సుమన్., రామగిరి తహసీల్దార్**

"ఈ నిర్మాణంతో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వీలవుతుంది. కార్యాలయం పూర్తయిన వెంటనే మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాము".

## డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు





**కరీంనగర్ బ్యూరో, మార్చి 28, (ప్రజాజ్యోతి):** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరా టంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సే నాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వా రు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్య క్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్య క్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి కాంగ్రేసేయుని బాధ్యత

- - శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ.శ్రీనుబాబు, తెలంగాణ స్టేట్ ఆయిల్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి



**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి కాంగ్రెసేయుని బాధ్యత అనీ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ.శ్రీనుబాబు, తెలంగాణ స్టేట్ ఆయిల్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీలోని శ్రీపాద ఐఎన్టియుసి భవన్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ అమలు కొరకు ఏప్రిల్ 03 న నిర్వహించబోతున్న జై భీమ్.. జై బాపు.. జై సంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ.శ్రీనుబాబు, తెలంగాణ స్టేట్ ఆయిల్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి పాల్గొని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు వివరించారు. జై భీమ్.. జై బాపు.. జై సంవిధాన్.. నినాదాలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం, సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడాలి అంటూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు జరుగుతున్న కుట్రలను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, సామాన్య ప్రజలకు అందాల్సిన అవకాశాలను బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పజెప్పుతోందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య అనీ, రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలనీ స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ ఆయిల్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మన దేశానికి ఒక గొప్ప మార్గదర్శి గ్రంథమని. కానీ, బీజేపీ ప్రభుత్వం తాత్కాలిక లాభాల కోసం రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. రిజర్వేషన్లపై దాడి, సంచార జాతులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాల హక్కులను హరిస్తున్న తీరును చూస్తూ ఊరుకోకూడదనీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డబాబు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఐఎన్టీయూసీ ఆధ్యత ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మైదం భారతి వరప్రసాద్, ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కోరకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చిందం మహేష్, రెండ్ల సందీప్, కొప్పుల గణపతి, ముస్త్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్, అవినాష్ గౌడ్, భోగే ప్రకాష్, బంకు మల్లేష్, ఆరెల్లి మహేష్ గౌడ్, అధిక సంఖ్యలో నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.